విశ్వనాథ వారి



# ముద్దు వడ్డన్లు-3

సంకలనకర్త: డా. వెలిదాల కోదండరావు

విశ్వనాథ సాహిత్య పీఠం ప్రచురణ

విశ్వనాథ వారి

# ముద్దువడ్డన్లు–3

సంకలనకర్త : డా. వెలిచాల కొండలరావు

విశ్వనాథ సాహిత్య పీఠం ప్రచురణ

విశ్వనాథవారి

# ముద్దువడ్డన్లు–3

సంకలనకర్త : డా. వెలిచాల కొండలరావు

© 2004 విశ్వనాథ సాహిత్య పీఠం ప్రచురణ

For Copies **SISTER NIVEDITA FOUNDATION**
11-4-654/3, Red Hills, Lakki-ka-pul, Hyderabad - 500 004.
Ph : 23396358 / 23305134

**M/S. VISALANDHRA BOOK HOUSE**
4-1-435, Bank Street, Hyderabad - 500 001.
and all its Branches in A.P.

Rs. : 50/-

Printed at **PARTHASARATHI PRINTERS**
Nallakunta, Hyderabad - 44.
Ph : 55108206 / 56608206

# ముందుమాట

"సత్యనారాయణగారు ఎప్పుడూ సాధువే! కాకపోతే, ఎవరైనా అన్యాయంగా గిల్లినప్పుడే ఆయనకు కోపం వస్తుంది. (ఆ గిల్లడం వ్రాతలతో కావచ్చు, చేతులతో కావచ్చు, మాటలతో కావచ్చు). అప్పుడే తిడతాడు. ఆ తిట్టడం మాత్రం మహా ఆనందంగా ఉంటుంది. (కోపానికి బదులు గిలిగింతలు పెట్టినట్టు). అందుకనే చాలా మంది కావాలని గిల్లి మరీ తిట్టించుకొనేవారు." (లక్ష్మణ యతీంద్రులు)

Satireలో, sarcasmలో, సున్నితమైన, సుకుమారమైన మందలింపులలో, ఎద్దేవాలలో సత్యనారాయణగారిది ఆరితేరిన చేయి. అతడి కోపం పిల్లవాడిపై తల్లి కోపం లాంటిది. ప్రేమతో కూడినదే కాని ద్వేషంతో, అసూయతో కూడినది కాదు. అందుకే సత్యనారాయణగారంటే అందరికీ అప్పటికీ ఇప్పటికీ అంత ప్రేమ.

సత్యనారాయణగారికి అప్రతిభావంతులంటే, చదవకుండా, ఎదగకుండా, అర్థం చేసికోకుండా, అర్థంచేసికొనే తహతూ తర్ఫీయతూ లేకుండా మాట్లాడేవారు, విమర్శలకు పూనుకునే వారంటే తెగకోపముండెడిది. చెడా బడా వాడిని వాడెంత వాడైనా చీదరతో, చివాట్లతో చెంపలు వాయించినట్లు వాయించేవారు. అయినా వారు వాటిని తిట్లుగా కాక దీవెనలుగానే భావించేవారు ఏ కొందరో తప్ప. తిట్టి కూడా భళే అని అనిపించుకున్నవారు బహుశా వారొకరేనేమో! బహుశా సాహిత్యపరమైన శత్రువులే కాని వ్యక్తిగతమైన శత్రువులు లేని అజాతశత్రువు వారొకరేనేమో!

ఈ రోజుల్లో హాస్యానికన్నా అపహాస్యానికి గిరాకీ ఎక్కువైపోయింది, చమత్కారానికన్నా కారానికి, ఛలోక్తికన్నా పర్షోక్తికి. సున్నితమైన సుకుమారమైన, అందమైన, అద్భుతమైన, ఆశ్చర్యకరమైన మాటేకాని, మాటకుమాటేకాని, ఔచిత్యమైన చిరుచిటపటలకేకాని ఆస్కారం చాలా తక్కువైపోయింది. ఇంకా చెప్పాలంటే, మాటల్లో, చేతల్లో హుందాతనం తక్కువైపోయి వెకిలితనం, వెర్రిబాగుల వాగుడు ఎక్కువైపోయింది. దాని వలన మనుషుల మధ్యా మనుషుల మధ్యా ఉండవలసిన సహృద్భావం తగ్గి ముభావం, ముక్కోపి భావం పెరిగిపోతోంది.

"మీ సాహిత్య జీవితంలో మరపురాని సంఘటనలు చెప్పండి" అని శ్రీశ్రీని ఎవరో అడిగారట ఒక తూరి. దానికి వారు

"ఒకటి - మహాప్రస్థానం గీతాన్ని భారతి మాసపత్రిక తిరగ్గొట్టడం.

రెండు - కవితా! ఓ కవితా! అనే గీతం చదువుతూ ఉంటే విశ్వనాథ సత్యనారాయణగారు అశ్రుసిక్త నేత్రులు కావడం" అని అన్నారట.

అలాగే, విశ్వనాథ సత్యనారాయణ గారి మరణానంతరం డా. సి. నారాయణ రెడ్డిగారిని ఎవరో ఒక విమర్శకుడు "మీ అభిప్రాయాలకి విశ్వనాథ అభిప్రాయాలకి పడదుగదా, మరి మీరు ఆయన దివంగతులైనప్పుడు "హిమాలయ పర్వత శిఖరం విరిగి పడిపోయింది" అన్నారట, అట్లా ఎందుకన్నారు." అని అడిగితే "చచ్చిపోయిన వాళ్ళని సంస్మరించేటప్పుడు తిట్టే సంస్కారం కాదు నాది. ఆయన నిజంగా తెలుగు సాహిత్యంలో హిమాలయ పర్వత శిఖరం లాంటి వాడే. ఆ మాటే అన్నాను" అని అన్నారట.

అదీ సంస్కారమంటే, సహృదయతంటే, సాహిత్య ఔదార్యతంటే, స్నేహశీలతంటే, నిజమైన నిష్పక్షపాత అవగాహనంటే. ఈ రోజుల్లో వలె శ్రీనాథులమని చెప్పుకొంటూ కోతుల వలె కీచులాడు కోవటం, ప్రతి సాహిత్యపరమైన విబేధాన్ని వ్యక్తిగత వివాదంగా, వ్యతిరేకంగా తీసికొని ముఠాలు ముఠాలుగా రాజకీయ వాదుల్లా విడిపోవడం కాదు, విరుద్ధాలు పెంచుకోవడం కాదు.

బహుశా, సాహిత్యంలో, మరీ కవిత్వంలో, తెనాలి రామకృష్ణుని తదుపరి గద్యంలోనైనా, పద్యంలోనైనా ఛలోక్తి, చతురత, చమత్కారాల చెమక్కులు విస్తృతంగా విసిరిన వారు కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణగారు తప్ప మరొకరు మనకు కనిపించరేమో?అంతటి హుందాతనం ఉన్నవారు, అంతటి సమయస్ఫూర్తి,

సందర్భ ఔచిత్యం కలవారు, ఏరికోరి ఏర్పడకుండా ఎగతాళి చేయగలవారు, నొప్పించకుండా ఒప్పించగలిగేవారు మరొకరు లేరేమో? పీఠికలు వ్రాసినా, వ్యాసాలు వ్రాసినా, కథలు వ్రాసినా, నవలలు వ్రాసినా, నాటకాలు వ్రాసినా, కవితలు వ్రాసినా, ఉపన్యాసాలిచ్చినా, పాఠాలు చెప్పినా, కమ్మకమ్మని హుషారు మాటలు చెబుతూ చిన్న చిన్న సంభాషణ వాక్యాల్లాంటి వాక్యాలతో నవ్వుతూ నవ్విస్తూ, సరదాగా సంబరంగా చివాట్లు పెడుతూకూడా చివుక్కుమనిపించని వారు ఒక్క విశ్వనాథ తప్ప గత రెండు శతాబ్దాలలో మనకెవ్వరూ ఎక్కడా కనిపించరేమో?

విశ్వనాథ అభిప్రాయాలతో ఏకీభవించని వారుకూడా విశ్వనాథగారి ప్రతిభను కొనియాడనివారు లేరు. అదీ ఆయన వ్యక్తిత్వం, అదీ ఆయన పర్సనాలిటీ, అదీ ఆయన గొప్పతనం, ఆయన సర్వకాలీన సార్వత్రిక acceptability.

జీవితాన్ని క్షుణ్ణంగా అన్ని దృక్కోణాలనుండి పరికించి, అనుభవించి, ఆకళింపుచేసికొని, జీవిత పరమార్థంతో దానిని జోడించి, తాత్త్విక దార్శనిక దృష్టియను సానపై దానిని సానబట్టి సాహిత్య సారస్వత కృషి చేసిన మహామనిషి, కళలు సృష్టించడం కలలుకనడం తప్ప కల్లాకపటమెరుగని కమనీయ హృదయుడు. నిజమైన సత్యాగ్రహి, నిష్కలంకి, నిరాడంబరి, నిత్యసత్యజీవి. లేకపోతే ఎలా అనగలడు సాక్ష్యాత్తు రామున్నే దాదాపు కళ్ళారా చూచానని? ఎలా వ్రాయగలడలా అంత కమ్మని రామాయణాన్ని, కల్పవృక్షాన్ని, కామధేనువుని?

విశ్వనాథ సాహిత్యంలో, వారి పీఠికలలో, ఉపన్యాసాలలో, ఉత్తరాలలో వర్ణనతో పాటు వ్యంగ్యానిది, Satireది, sarcasmది, Humorది, ironyది ఎంతో కొంత భాగం వృత్తానికి ఒక మేలి ముసుగులా అచటచటా ప్రతిబింబిస్తూ పదార్థానికి పసందైన పదును పెడుతుంది. ఇది సంఘం ఒక విధంగా కాక మరొక విధంగా పోవడాన్ని సూచిస్తుంది. వ్యక్తులు, సంఘాలు, దేశాలు ఎలా పెడదారిలో, పెంకెదారిలో పోతున్నాయో, అలా ఎందుకు పోగూడదో వ్యాఖ్యానిస్తుంది.

విశ్వనాథకు చెందిన వర్ణనలు, అలంకారాలు, సమాసాలు ఎంత ప్రసిద్ధమో, వారి సుతిమెత్తని సూదిపోటు మాటలు కూడా అంతే ప్రసిద్ధము. Bernard Show, Oscar Wilde, Gold Smith, Voltaire వారిలా సత్యనారాయణగారికి ఎలా భావనవ్వులతో, భాషామువ్వలతో నాట్యం చేయించాలో తెలుసు. "విష్ణుశర్మ ఇంగ్లీషు చదువు" లో హాస్యంతో, వెక్కిరింపుతో, దెప్పడంతో, ఎద్దేవాచేయడంతో విశ్వనాథవారు హ్యూమర్‌లో ఎంతపై స్థాయికి ఎంత హుందాగా పోగలరో మనకు విదితమవుతుంది. వారి "చిన్నకథలు"లో మనం వాటిని చదువుతూ చదువుతూ మనమే నవ్వుకునే ఎన్నెన్నో సన్నివేశాలు మనకు కనబడతాయి. "వేయిపడగలు"లో తదితర రచనలలో కూడా అచటచటా వారి హాస్యప్రతిభ కనబడుతూనే ఉంటుంది.

విశ్వనాథ సత్యనారాయణగారి పీఠికలు, ఉపన్యాసాలు, వ్యాసాలు, తదితర రచనలనుండి, ప్రత్యేకంగా "విష్ణుశర్మ ఇంగ్లీషు చదువు", "పులుల సత్యాగ్రహం", "చిన్నకథల" నుండి సేకరించిన కొన్ని ముచ్చటైన ఛలోక్తులు, చమత్కారాలు, వ్యంగ్యాలు, అధిక్షేపాత్మక మాటలు దిగువ సుదహరిస్తున్నాను, మరికొన్ని మరొక పుస్తకంలో పొందుపరుస్తాను.

*****

కొందరు నేను కవినేకాను, పండితుడనంటారు. ఆ లెక్కలో నేను రెండునూ కాను. నేను పండితుడనుకానని నాకు తెలియును. కవిని కానని వారికి తెలియును. వెరసి సున్నకు సున్న హళ్ళికి హళ్ళి. కాని వ్రాసిన కొన్ని పుస్తకములు కనబడుచుండగా కవిత్వమిదియను నిశ్చితాభిప్రాయము లేని కొందరు నేను కవిననుకొనవచ్చును. కవిననుకోనినవారు కూడా నొక నిశ్చితాభిప్రాయము మీదనే యట్లనుకొనుచుండవచ్చును. ఇదేమియు నిశ్చితముగా చెప్పుటకు వీలు లేకున్నది. నన్నయాదుల మార్గము కవితామార్గమైనచో నేనును కవిని గావచ్చును. వారిది కానిచో నాదియు కాదు. కాని వారు చనిపోయిన కవులు. వారిప్పుడు మారరు. నేను బ్రతికి యుంటిని. మారవచ్చును కదా! మారలేదు. ఈ నేను వ్రాసినది ఆ చనిపోయిన కవుల కవితారాసిలో చేర్చి దానికిచ్చినంత గౌరవము ఆ గౌరవములో కొంతభాగమో కనీస మీ కవిత్వమటువంటిది అని ముభావముగా నూరకొనుటయో చేయవచ్చును కదా! ఇదియును కాక దేశములో నెవరో కొందరు క్రొత్తమార్గమున పోవుచున్నారు. కాని వేలాది మంది కవులు ఈ పద్యములు గణములు యతులు ప్రాసలు వ్యాకృత శబ్ద స్వరూపములు సమానములు – ఈ దారినే పోవుచున్నారు. వారందరకు లేని యీ పట్టింపు నా విషయములోనే యెందుకు?

341

సామాన్యంగా నేర్పరియైన రచయిత కావ్యానికి మొదటా చివరా కావ్యంలో తాను చెప్పదలచుకొన్న అంతరార్థాన్ని నిక్షేపిస్తాడు. దానిని బట్టే ప్రధానంగా ఆ కావ్యములో వున్న అర్థం తెలుస్తుంది. మరిన్నీ యీ విషయాన్నే తన కావ్యంలో బహుస్థలాల్లో చెబుతూ వుంటాడు. ఇవి మూడు ప్రధానంగా కావ్యము యొక్క అంతరార్థాన్ని తెలియజేస్తాయి. నేర్పులేని కవి యిల్లా చేసుకోలేడు. దేనితోనో మొదలుపెడతాడు. మరేదో చివరికి తేలుస్తాడు. మధ్య అతని యిష్టం వచ్చినట్లు వ్రాస్తాడు.

342

వేయిపడగలు నవలలోని చివరి రెండు పుటలు చదివినచో దాని యంతరార్థము తెలియును. అంతయు సూచనగా నిచ్చుటనేయున్నది. అనగా యీ దేశమునందు సర్వధర్మములు నశించవచ్చునుకాని, దాంపత్యధర్మము పాతివ్రత్యము యెన్ని బిల్లులుపెట్టినను పోదని తాత్పర్యము. వట్టి లౌకికమైనది, వట్టి వికారమైనదియైన బుద్ధిగల యొకాయన యీ కావ్యము చదివి ధర్మారావునకు రెండవ యరుంధతిని పెండ్లి చేయించటను గూర్చి ప్రస్తావిస్తూ చివరకు సంకర వివాహము చేయించితివేమి యన్నాడు. కొందరి బుద్ధిలో అది పెండ్లికానిచో స్త్రీ పురుషులమధ్య వయస్తారతమ్యము ప్రేమక్రింద గొప్పచేయబడి వివాహమన్నచో తప్పుగా

పరిగణింపబడుచున్నది. ఇది యాధునికుల నాగరికతా సంపత్తి. ధర్మముయొక్క స్వరూపము తెలియకపోయినచో నీ కావ్యమర్మ మర్థముకాదు.

యదభిముఖముగజెప్పిరో యల్లదాని
తదభిముఖముగజూచిన ధర్మమొప్పు
నపముఖమ్ముగ జూచిన నఖిల దోష
కలితముగదోచు ధర్మ సంఘాతమెల్ల.

343

అసలీ విద్యా పద్ధతిలో గురువు చేయునది ఏమీయు లేదు. ఒక కృతిక విద్యాపద్ధతి గురుస్థానమాక్రమించుకొని గాడిదలను గుర్రాలను ఒకేచోట చేర్చుతోంది.

344

చదువు రెండు విధాలు. ఒకటి గుమాస్తా పని చేసేది, రెండవది రాజ్యాలేలేది. మొదటి చదువు రాకుండా ఉంటే రెండవ చదువు తేలిగ్గా వస్తుంది.

345

పూర్వకాలంలో పెళ్లిళ్లు చేసేవాళ్ళు. అల్లుడు చస్తే మనోవృత్తి యెంత వస్తుందనే లెక్కగా యిచ్చేవాళ్ళు. ఇప్పుడు ఆ లెక్కమారిందనుకోండి. మామగార్ని యెన్నాళ్ళల్లో దివాలా తీయించవచ్చునను లెక్కలో ఇప్పుడు సాగుతున్నది. (దమయంతీ స్వయంవరం).

346

కొంచెం మోటుగా మాట్లాడుతాను, మీరేమి అనుకోవద్దు. మలవిసర్జన యనునది ఒకటుందికదా, ఒక శరీర ధర్మం. అలాగే కావ్య ధర్మం అనునది కూడా ఒకటుంటుంది, కావ్యనీతి, కావ్యరీతి. ఇది యెందుకంటే, అది కూడా ఎందుకని అనవలసి వస్తుంది. ఇది ఇలాగే ఎందుకంటే అది కూడా అలాగే ఎందుకని అనవలసి వస్తుంది.

347

మన సాహితీ సంస్కృతులు ఇప్పుడు మనవద్ద లేవు. అవి చిన్నాభిన్నమయి విచ్ఛిన్నమై విడివిడిగా పురాతన వస్తుప్రదర్శనశాలల్లో, పాత గ్రంథాలయాలల్లో మాత్రమే కనిపిస్తాయి.

348

A kiss is a different thing in different countries. The Kiss of a European covers the whole mouth, the kiss of an Indian touches the cheek only (of course the kiss of an Indian too now imitates the



kiss of a European). వారికి పెదవి ప్రధానమైతే మనకు ముదవి. మనకూ వారికీ అదీ తేడా అన్నింటిలో కూడా.

349

చంపండి, చీరండి, చండాడండి అంటేనే సాహిత్యమా? లేక అనేకానేక చిత్రవిచిత్రములైన రాజకీయాలను కవిత్వాలతో పులిమితేనే కవిత్వమా? ప్రతి తలకుమాసిన వాడు ఇది సాహిత్యం, ఇది కాదు అంటే ఒప్పుకొని తీరాల్సిందేనా?

350

విశ్వవిద్యాలయాలు ఉన్నాయి. అక్కడున్న పెద్ద పెద్ద జీతగాండ్లు వాళ్ళ గోల వాళ్ళదే కాని వాళ్ళకు లోకంతో సంబంధం లేదు. వాళ్ళకు నిబంధనలున్నాయి కాని ఏ బంధాలూ, నిర్బంధాలూ లేవు.

351

సంస్కృత ఆంధ్రములు చదివిన వారికంటే ఇంగ్లీషు చదివిన వారిలోనే ఛాంధసులు ఎక్కువున్నారు. కాకపోతే వీరికి చెందింది నిజానికి చెందిన చాంధసమైతే వారికి చెందింది ఇజానికి చెందింది. అంతే.

352

ఈ కథ మొదలు పెట్టినప్పటినుంటీ వాడికి ప్రాముఖ్యం వచ్చింది అని నేనన్నాను పొరపాటున. నా కొడుకు పట్టుకున్నాడు, నాన్నా! ప్రాముఖ్యము కాదు. ప్రాముఖ్యత అన్నాడు. నేను ఔనంటాను, వాళ్ళు కాదంటారు. అన్ని పత్రికలలో ప్రాముఖ్యత అనే ఉంటుంది. పత్రికలకన్న గొప్ప వాడవా నువ్వు? ప్రాముఖ్యతే రైటు. ఐఖ్యతే రైటు. నేనేం చేయను? (దమయంతీ స్వయంవరం)

353

ఆరోజుల్లో నాకు అనుమానంగా ఉండేది. ఇంత మంది దొంగలున్నారా ఇంతమంది రక్షక భటులుండడానికని. ఇప్పుడనిపిస్తోంది బహుశః ఇంకా తక్కువేనేమోనని (దొరలందరూ దొంగలుగా మారిపోతోన్న రోజులు కదా ఇవి, అందుకని).

354

మరి కొంత దూరం పోయాక అక్కడ (జూ లో) ఒక బోనులో ఇంకొక ఇద్దరు నీగ్రోలున్నారు. వాళ్లుదొరలలాగా లాగులు, లస్కర్లు, కోట్లు ,బూట్లు, టోపీలు, టైలు వగైరా ధరించారు. నాకు వారిని చూస్తే నవ్వొచ్చింది. నన్నయ్యగారు నన్ను చూసి ఎందుకు నవ్వుతున్నావన్నారు (కలలో). నేను "ఒక్కొక్క జాతికి ఒక్కొక్క రకం దుస్తులు అందాన్ని చేకూరుస్తాయి.

వీళ్లకి ఇవేమీ అందంగా లేవన్నాను." నన్నయ్యగారు నవ్వాడు. ఆయన నవ్వే చమత్కారం. ఆ నవ్వు పరిహాసానికో, చమత్కారానికో, అంగీకారానికో తెలియదు.

## 355

అంతా అగావుగా వుంటుంది ఈ ఇంగ్లీషుభాష, ఇంగ్లీషువాళ్ల దోరిణి. వాడు చెప్పిందానికి నీవు సమాధానం ఇవ్వలేక పోతే అవతలివాడు చెప్పింది ఒప్పుకునేవాళ్లు పూర్వకాలంలో. ఇప్పుడు ఈ ఇంగ్లీషు భాష వచ్చాక అదికాదు. వాడు అవుననడు కాదనడు. అదేదో చాలా గొప్పతనం లాగా I beg to differ అని అంటాడు. అదెందుకంటే వాడు మొదటనే విబేధించడానికి, విరోధించడానికి నిర్ణయించుకుంటాడు కనుక (ఏది చెప్పినా, అది ఒప్పయినా తప్పయినా ఒప్పుకోనని ఒట్టువేసికొని వస్తాడు కనుక).

## 356

"అదేమిటి, నీ దుంపతెగ! నాలుగైదు శాస్త్రాలు చదువుకున్న వాడు తాగుతాడా?" అన్నాను నేను. అది అన్నది "మీకు తెలియదు ఈ రోజుల్లో వాడుతాగుతాడా వీడు తాగుతాడా అని చెప్పడానికి వీలులేదు. మా ఊళ్లో ఒక పండితుడున్నాడు. ఆయన త్రాగుతాడు. మా నాయన ఆయనను ఏమండీ మీకిది న్యాయమా? యని అడిగాడు. అతడు, అదికాదయ్యా త్రాగటం మొదలు పెడితే దాంతో ఎంతో లాభం వుంది. పెద్ద పెద్ద ఆఫీసర్లతో స్నేహం చేయవచ్చు, పనులు చేయించుకోవచ్చు, ప్రతిష్ఠ పెరుగుతుంది" అని అన్నాడు.

## 357

జాతీయగీతమంటే చాలా మంది వట్టి ఆర్థిక గీతమని అనుకుంటారు. కాదు. వారికది సంప్రదాయ గీతమని తెలియదు.

## 358

కవిత్వం చెప్పేవాడు గొప్పా లేక కట్టెలు కొట్టేవాడా? అని అంటే, ఇరువురూ గొప్పే అని అనవలసి వస్తుంది. మరి ఒకడికి ఎక్కువ గుర్తింపు, ఎక్కువ ప్రతిఫలం ఎందుకు, మరొకరికి తక్కువ ఎందుకంటే దానిలో ఒకటి ప్రతిభకు చెందిందైతే ఇంకొకటి నేర్పుకు చెందింది. ప్రతిభ ఎప్పటికీ నేర్పుకంటే అరుదు కనుక, ఏది అరుదో దానికి విలువెక్కువ అందువలననే దానికి ఖరీదెక్కువ అని అనవలసి వస్తుంది.

## 359

మీరు బయటి వర్ణాన్నీ కులాన్నీ అవును లేక కాదు అని అనవచ్చు. కాని లోపలున్న కులాన్ని ఎలా కాదనగలరు. బయటి వాటికి ఉన్నట్టే లోపలి వాటికి కూడా వాటికి చెందిన వర్ణాలు, కులాలు వాటికుంటాయి. సూక్ష్మంగా ఆలోచిస్తే. ఉదాహరణకు ఒకడు 'ఏ' గ్రూపు రక్తానికి చెందిన వాడైతే మరొకడు 'బి' గ్రూపుకు. మరింకేదైనా గ్రూపుకు. అది



కాదన్నావు ఇది కాదనగలవా? ఆయా గ్రూపు రక్తానికి చెందిన లక్షణాలూ గుణాలూ వాటికుంటాయి. తదనుగుణ్యంగా వాటికి చెందిన లక్ష్యాలూ, గమ్యాలూ, రీతులూ, స్పందనలూ వాటికి.

## 360

అచ్చమైన ఆవు పాలల్లో ఉన్న గుణం వేరు గేదె పాలల్లో ఉన్న గుణం వేరు. ఆవు పాలల్లో ఆ గుణం ఎందుకు, గేదె పాలల్లో ఈ గుణం ఎందుకు అని అడిగితే సమాధానం ఎవరు చెప్పగలరు. అలాగే వర్ణాలు కూడా అంతే. వీటికి చిన్నా పెద్దా, గొప్పా తక్కువలతో ప్రమేయం లేదు (గొప్ప తక్కువలు సాధారణంగా వాటివాటి లభ్యతా అలభ్యతల పరిమాణాల బట్టి ఏర్పడతాయి. ఏది అరుదో దానికి విలువెక్కువ కనుక ఖరీదెక్కువ, అలాగే గుర్తింపు, గౌరవము, మర్యాద కూడా ఎక్కువ). వర్ణాలు అనేవి గుణాలు, లక్షణాలు మాత్రమే. ఆ గుణాలు, ఆ లక్షణాలు కావాలంటే ఆ రక్తాలు కావాలి. ఇవి ఎంత చెప్పినా అర్థం కావు. వారె మూఢులవుతూ ఇతరులను కులమూఢులు వర్ణమూఢులు అని అంటూ వారి వెన్ను వారే వెనుదిరిగి చూచుకోనివారికి.

## 361

బజారు మాటల కోసం సంస్కృతం చదువుకోవడం హర్షించదగింది కాదు.

## 362

కాల్డ్ వెల్ అనే తెల్లవాడు తన అభిప్రాయాల ప్రకారం ద్రావిడియన్ సైకాలజీ అనే ఒక గ్రంథాన్ని వ్రాస్తే నెహ్రూ పండితుని దగ్గరనుండి అందరికీ అదే ప్రమాణమాయె. ఆ కాల్డ్‌వెల్ లాంటి మహాశయులు మనకు ఆర్య ద్రావిడ వాద విబేధాలు సృష్టించారు. మనకు నిజమేదో కానిదేదో మన పురాణాల వెరుగు వెళ్ళి నిశ్చయించుకునే దారికి అడ్డుకట్ట కట్టారు.

## 363

ఒకడు ఎవడి జోలికి పోనక్కర్లేదు. తానేదో న్యాయంగా సంపాదించుకొంటాడు, తింటాడు. వాడు ఒకణ్ని ఉద్ధరిస్తానని బైయలుదేరడు. ఇలాంటివాడు "సంసారి". లోకంలో ఎక్కువమంది వీళ్లు. వాళ్లమీద బ్రతికేవాళ్లు బిచ్చగాళ్లు. (చిన్నకథలు)

## 364

మళ్లీ చెబుతున్నాను మానవులలో సంసారులు, బిచ్చగాళ్లు రెండే రెండు రకాలు. మతాలు, అధికారాలు, రాజ్యాలు సంసారులకు పట్టవు. వాళ్లు పాపం మేకల్లాంటి వాళ్లు. అవన్నీ

బిచ్చగాళ్ళకు, తోడేళ్ళలాంటి వాళ్ళకు. ఈ రెండు రకాల మనుష్యులు పుట్టడంతోటే అలాపుడుతారు.

365

కొందరు బిచ్చాన్ని బిచ్చమనరు. ' పగిడి', 'నజరానా', 'టిప్పు', 'ఇనామ్', 'మామూల్' వగైరా వగైరా అని అంటారు. నన్నడిగితే వీరందరేకాదు, డబ్బు తీసికొని జీతం పుచ్చుకొని కూడా సక్రమంగా విధి నిర్వహించని ప్రతివాడూ బిచ్చగాడే. (బిచ్చగాని కంటే కూడా అధ్వాన్నమయిన బిచ్చగాడు లుచ్చగాడు) (చిన్నకథలు)

366

కొన్నాళ్లు బిచ్చగాళ్లలో చేరి బిచ్చమెత్తాను. ఆ తదుపరి ఓమారు మా ఊరికెళ్ళాను. అక్కడి సంపాదన కన్నా ఈ సంపాదనే సుఖము, సలభము, స్థిరము అని అనిపించి తిరిగొచ్చి వీళ్ళలో చేరాను. (ఓ బిచ్చగాడు విశ్వనాథ వారి చిన్నకథలలోని "ముగ్గురు బిచ్చగాండ్లు" లో)

367

ఇంగ్లీషు భాష చదివిననే విద్యావంతుడు. ఇంగ్లీషుభాష, "విద్య" యను శబ్దానికి ఒక తలమీది ముల్లెవలె.

368

అందరూ బిచ్చగాండ్రే. ఒకడు అక్కడికక్కడే చేయిచాపే బిచ్చగాడయితే, మరొకడు కాస్త దూరం నుండి చేయిచాచే బిచ్చగాడు. అంతే తేడా.

369

మరి ఇన్నాళ్లు మీరు శ్రీనాథుని గురించి ఎందుకు అనలేదు అని మీరు ప్రశ్నిస్తే (పత్రికల వారు) "మీరు ఈ సారస్వత పనినిమాత్రమే చేయండి, మీకు వార్షికముగా ఇంత యిస్తామని నన్నెవ్వరూ అనుగ్రహించలేదు కదా. నా బ్రతుకు నేను బ్రతుకుచు, నా కష్టములు నేను పడుచు, కొద్దిగా వీలు దొరికినప్పుడు, అప్పటికి వ్రాయక తప్పదనుకున్నప్పుడు వ్రాస్తున్నాను."

370

"మరునాడు విశ్వవిద్యాలయానికి వెళ్ళాను. వీరు తిక్కన్నగారు అని చెప్పాను (కలలో). ఎవడి దారిన వాడేపోతున్నాడు తప్ప పట్టించుకున్నవాడు ఒక్కడు దిక్కులేడు. తెలుగు శాఖాధ్యక్షుడు ఆ గదిలో ఉంటారండి వెళ్ళండి అన్నారు. వెళ్ళాము. ఆయన ఇంటికి వెళ్ళిపోయారు అన్నారు. ఎమిచేయాలి? ఇంకా కొందరు పండితులున్నారు కదాయని ఒకాయన దగ్గరికెళ్ళాము. ఆయన "దయచేయండి, కూర్చోండి" అన్నాడు. "వీరే తిక్కన్న గారండీ" అన్నాను. "బాగుంది" అన్నాడు. "పిండాకూడు బాగుండడమేమిటి", నాకు



తెలియలేదు. కాసేపటి తరువాత తిక్కనగారితో "ఏమండీ మీరు నిశ్చింతగా" అని వ్రాశారు. "నిశ్చింతముగా" అని ఉండనక్కర్లేదా" అన్నాడు. తిక్కన్న కళ్లు చింతనిప్పులైనాయి.

371

ఆయన ఎవరో నాకు తెలియదాయే. తెలిసిన తరువాతగదా గుర్తిస్తాం, గౌరవిస్తాం. అందుకనే మనవాళ్లు రావటంతోనే "ప్రవర" చెప్పి "అహంభి అభివాదయే", అని అంటారు. ప్రవర చెబితే ఫలానా వారని తెలుస్తుంది. వీరు ఇంగ్లీషువారు అలా కాదు. వారితో కూడా ఒకరిని వెంట తీసికొస్తారు అతడు ఇతడ్ని పరిచయం చేస్తాడు. అదీ వాళ్ల వరుస. (వాళ్లపై వాళ్ల భరోసా)

372

"ఎవడికోసం వింటావు నన్ను" (ఒకడు తనను తరుచుగా వినడానికి వచ్చినతనితో విశ్వనాథ) నన్ను రక్షించేందుకు వింటావా? నీకు ఏ పనీ పాటా లేదాయె, కాలం గడవదాయె. అందరు ఏవరి పనులు వాళ్ళు చూసుకుంటారాయె, నీవు వెళితే ఎందుకొచ్చావురా అన్నట్లు చూస్తారు, చీదరించుకుంటారు, ఓరగంట చూస్తారాయె. దిక్కులేక నా దగ్గరకొస్తావు. పై పెచ్చు వచ్చి నన్ను వెక్కిరిస్తావు. నా కవిత్వం బాగులేదంటావు. నీ శార్ధం మళ్ళీ నేనేగతి.

373

తిట్టు! ఇంకా తిట్టు! నీవు తిడుతున్నావంటే నన్ను చదువుతున్నావన్నమాట. ఇంకా తిడుతున్నావంటే మరింత చదువుతున్నావన్నమాట, చదువక తప్పదన్న మాట. నీకు తెలియకుండానే నన్ను మెచ్చుకుంటున్నావన్నమాట. అసలు నన్నడిగితే తిట్టడానికీ మెచ్చుకోవడానికీ తేడా లేదు, రెండూ ఒకటేనంటా, నీవేమంటావో మరి.

374

పూర్వం రావణాసురుడు, హిరణ్యకశపుడు, వృత్తాసరుడు, నరకాసురుడు వచ్చారంటే యుద్ధాలు చేస్తే చేశాం. వాళ్ళు గెలిస్తే గెలిచేవాళ్ళు. మేము పోయి ఎక్కడో తలదాచుకునే వాళ్ళం. వీళ్ళతో యుద్ధాలూ లేవు పాడూ లేదూ. (తార్కికులకు) కత్తులూ లేవు, కఠారులూ లేవు, వీరి చేతిలో ఉన్నది ఒకే ఒక వజ్రాయుధంలాంటి ఆయుధం. దానిపేరు కుతర్కం. నేను అది "ఆవు" అని అంటాను. వాడు కాదంటాడు. అలా అనడం అట్లావుంచండి, పైపెచ్చు గోవు శబ్దం నుండి ఆవు పుట్టనే పుట్టదంటాడు. (విష్ణుశర్మ ఇంగ్లీషు చదువు)

375

ముక్కు తిమ్మన్న యని ఆయన పేరు ఎందుకొచ్చిందంటావా? ఆయన ముక్కుమీద పద్యం వ్రాశాడు. అది రామరాజభూషణునికి ఇచ్చాడు. పద్యం రామరాజభూషణునికి

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=751**

* * *

**Read other books by Dr. V. Kondal Rao@**

**http://kinige.com/kbrowse.php?via=author&id=164**